


రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో మోపాల్ మండల సర్పంచులు, రూరల్ మండల బీఆర్ఎస్ నాయకులు

మోపాల్ (ఖలీల్‌వాడి)/ నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 15 : మోపాల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తోపాటు రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో సిద్ధార్థ, సాయిరెడ్డి, భరత్ భూషణ్, ముత్తెన్న, పరశురాం గోకుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం కలిశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన ఓట్ల వివరాలపై ఎమ్మెల్యే వారితో చర్చించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమష్టి కృషితో అత్యధిక స్థానాల్లో విజయం సాధించేలా కృషిచేయాలని అన్నారు. సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకునేలా పనిచేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో బొల్లెంక గోపాల్‌రెడ్డి, మున్నూరు ప్రభాకర్, సాలూగారి మోహన్, పవన్, తిర్మల్, సుమన్ తదితరులు ఉన్నారు.

## తిరిగి కల్లెడి సర్పంచ్‌కు బాధ్యతల అప్పగింత

మాక్లూర్, డిసెంబర్ 15: మండలంలోని కల్లెడి గ్రామానికి చెందిన సర్పంచ్ లావణ్యా ప్రసాద్‌గౌడ్ గతేడాది నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డాడని కలెక్టర్ ఆమెను పదవి నుంచి తొలగించిన విషయం విధితమే. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశాలు జారీ చేయగా శుక్రవారం తిరిగి సర్పంచ్‌గా ఆమెకు నియామక ఉత్తర్వుల కాపీతోపాటు చెక్‌పవర్‌ను అందజేశామని ఎంపీడీవో జయక్రాంతి తెలిపారు.

## కరపత్రాల ఆవిష్కరణ

వేల్పూర్, డిసెంబర్ 15: పడిగెల్‌లో మల్లన్నస్వామి జాతర కరపత్రాలను శుక్రవారం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. శుక్రవారం నుంచి వారం రోజులపాటు జాతర ఉత్సవాలు కొనసాగుతాయని వారు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కల్లెడ బాలయ్య, అంగు పెద్ద భూమన్న, పోచంపల్లి బద్దం రాజేశ్వర్, వెల్మల గంగాధర్, దుబ్బాక అశోక్ పాల్గొన్నారు.



టీఎన్జీవోస్ కేంద్ర సంఘ ప్రధానకార్యదర్శి మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును నూతన సచివాలయంలో టీఎన్జీవోస్ నాయకులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అలుక కిషన్, శేఖర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కొండల్‌రెడ్డి, సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.
– ఖలీల్‌వాడి, డిసెంబర్ 15

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to **Badavath Srinivas S/o. Badavath Dasharath,** Aged 32 Yrs, Occ:Business, R/o. H.No.11-86, Sampally Thanda Village, Dichpally (M), Nizamabad (Dist) (Borrower/ Property holder) mortgage of the schedule referred plot Property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot No.(4) bearing Sy.Nos. 379/ఋ, 379/ఊP2, 382/P2, 379/ఋ, & 383/అ of Mentrajpally Village shivar, admeasuring 258.33 Sq.Yds or 215.98 Sq. Mtrs situated at Sampally Thanda H/o. Mentrajpally Village, Dichpally Mandal, Nizamabad Distirct, within the Gram Panchayat limits of Mentrajpally Village, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural, Dist. Regn. Nizamabad (Subject matter of the Regd. Partition Deed Document No.8890/2023 Dt.10.10.2023 SRO Nizamabad Rural

**As Bounded by : North:** Plot No.5, **South:** Open Plot No.3 (Allotted to the First Party Smt Badavath Anitha) **East:** Land of Neighbours **West:** 20'-0"Main Road.

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to **Dodle Prasad S/o. Dodle Chinnaiah,** Aged 32 Yrs, Occ:Agriculture, R/o. H.No.1-62, Puppalapally (V), Jakranpally (M), Nizamabad (Dist) (Borrower/ Property holder) mortgage of the schedule referred plot Property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Existing Open Place (Dismantled house) bearing G.P.No.1-59/1 (Assessment No.901) situated at Puppalapally Village of Jakranpally Mandal, Nizamabad District admeasuring 261.77 Sq.Yds or 218.86 Sq.Mtrs within the limits of Gram Panchayat Puppalapally, under the jurisdication of Regn.Sub Dist. Armoor and Regn.Dist. Nizamabad (Subject matter of the Regd.Gift (Settlement) Deed Doct No. 6901/2023 Dt.01.11.2023 SRO Armoor)

**As Bounded by : North:** G.P.Road **South:** Open Place of Baira Gangadhar **East:** House of Lokam Chinnaiah **West:** G.P.Road.

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to **Vanjari Gangadhar S/o. Pothanna,** Aged 47 Yrs, Occ:Business, R/o. H.No. 8-121/1, Velmal (V), Nandipet (M), Nizamabad (Dist) (Borrower/ Property holder) mortgage of the schedule referred plot Property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

The Open Plot No.1, being part of the land comprised in Sy.No.1151/అ/1 of Kalledi Village Shivar, admeasuring 272.22 Sq.Yds or 227.60 Sq.Mtrs situated at Deekampalli Village H/o.Kalledi Village Shivar, Makloor Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Deekampalli under the jurisdication of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Sale Deed Document No.13418/2019 Dt.14.11.2019 SRO Nizamabad Rural]

**As Bounded by : North:** Neighbours Land **South:** 22'-0" wide road **East:** 18'-0" wide road **West:** R&B Road (Velmal to Deekampally)

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to **Korva Jeevan S/o. Korva Swamy das,** Aged 41 Yrs, Occ:Business, R/o. H.No. 7-47/7, Macharla (V), Armoor (M), Nizamabad (Dist) (Borrower/ Property holder) mortgage of the schedule referred plot Property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that the RCC Roofed house (G+1) bearing H.no.7-47/7, Assessment No.47 admeasuring total site are 31'-6" x 43'-6"=1370.25 Sq.fts or 152.25 Sq.Yds or 127.30 Sq.Mtrs, out of which RCC Roofed Plinth Area Ground Floor 987.12 Sq.Fts, First floor 1066.62 Sq.fts situated at Macharla Village of Armoor Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Macharla, under the Jurisdiction of Regn.Sub Dist. Armoor and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Gift (Settlement) Deed Doct No.4896/2016 Dt.09.12.2016 SRO Armoor)

**As Bounded by : North:** House of Ashirvadam **South:** Road **East:** House of Talari Andri **West:** Main Road.

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

## వృద్ధురాలిని బెదిరించి చోరీ

నిజామాబాద్ క్రైం, డిసెంబర్ 15 : జిల్లాకేంద్రంలోని రెండో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం పట్టపగలు ఓ దుండగుడు ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని బెదిరించి బంగారం, నగదును ఎత్తుకెళ్లాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శివాజీనగర్ ప్రాంతంలో గోపు గంగమ్మ అనే వృద్ధురాలు ఒంటరిగా ఉండడాన్ని గమనించిన దుండగుడు.. ఆ ఇంట్లోకి చొరబడ్డాడు. గంగమ్మ గొంతు నొక్కి, అరిస్తే చంపుతానంటూ బెదిరించాడు. ఆమె నుంచి ఐదు తులాల బంగారు గొలుసుతో పాటు రూ.10 వేల నగదును దోచుకొని పరారయ్యాడు. కొద్ది సమయానికి బాధితురాలు తేరుకొని చుట్టుపక్కల వారికి చెప్పడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. బాధితురాలి ఫిర్యాదుతో ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించగా.. దుండగుడి ఆనవాళ్లు ఓ కెమెరాలో కనిపించాయి. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## టవర్‌లోని 5జీ సిగ్నల్ పరికరం..

జక్రాన్‌పల్లి, డిసెంబర్ 15 : మండలంలోని అర్గుల్ గ్రామశివారులో ఉన్న ఎయిర్‌టెల్ టవర్‌లోని 5జీ సిగ్నల్ పరికరాన్ని గురువారం రాత్రి 11 గంటలకు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. విషయం తెలుసుకున్న ఎయిర్ టెల్ సంస్థ ప్రతినిధులు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తిరుపతి తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యుడు నర్సింహస్వామి

కమ్మర్‌పల్లి, డిసెంబర్ 15: మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో శుక్రవారం జన ఆరోగ్య సమస్య సమితి సమావేశం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యుడు నర్సింహస్వామి ఫ్రైడే–డ్రైడే, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దోమలతో వచ్చే డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా తదితర వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈనెల 21న మోర్తాడ్‌లో పురుషులకు కుటుంబ నియంత్రణ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి శాంతికుమార్, ఏఎన్ఎం కృష్ణవేణి, ఎం.స్వరూప, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




అవగాహన కల్పిస్తున్న సీఐ కృష్ణ

ఇందల్వాయి, డిసెంబర్ 15 : టీయూలోని ఆర్ట్స్‌కళాశాలలో సైబర్‌నేరాలపై పోలీసులు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిచ్‌పల్లి సీఐ కె.కృష్ణ హాజరై మాట్లాడారు. మితిమీరిన స్మార్ట్‌ఫోన్ల వినియోగం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని, మానసిక చికాకులు, మనోవ్యాధులు పెరిగే అవకాశముందని తెలిపారు. అనవసరమైన యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోవద్దని సూచించారు. సైబర్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సైబర్ మోసాల బారిన పడితే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సమావేశంలో ఎస్సై మహేశ్, ప్రిన్సిపాల్ ఆరతి, ప్రసన్నరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ పోస్టును నిరుద్యోగులకు ఇవ్వాలి'

ఇందల్వాయి, డిసెంబర్ 15 : సారంగాపూర్ బీఎడ్ కాలేజీ ప్రిన్సిపాల్ వెకేన్సీ పోస్టును నోటిఫికేషన్‌లో మొదటి ప్రయారిటీ నిరుద్యోగులకు ఇవ్వాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. యూనివర్సిటీ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా నోటిఫికేషన్ విడుదల చేసి, రిటైర్మెంట్ అయినా.. వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. రిటైర్డ్ ఉద్యోగులకు అవకాశాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. దరఖాస్తు తేదీని పొడిగించాలని, అర్హతలున్న నిరుద్యోగ యువతకు పోస్టును ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలి

డిచ్‌పల్లి, డిసెంబర్ 15 : గిరిరాజ్ కళాశాలలో పీజీ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని, రూ.36 వేల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పీజీ చదువుతున్న విద్యార్థులకు ఇవ్వాలని జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. టీయూ అడ్మిన్ భవనం ఎదుట శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. జీజీ కళాశాలలో పేద విద్యార్థులు చదువుకుంటున్నారని, రూ. 36 వేలకు ప్రభుత్వం రూ.20 వేలు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నదని.. మిగతా డబ్బులు విద్యార్థులు కట్టాలని ప్రిన్సిపాల్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా కోశాధికారి దేవిక, యూనివర్సిటీ నాయకులు శివసాయి, రవీందర్, రామకృష్ణ, అక్షయ్, ఆకాశ్ పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి మత్స్యకార్మికుడి మృతి

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్15: ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామ శివారులో బైక్ అదుపు తప్పి మత్స్య కార్మికుడు తోపారం భారత్ (28) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. గురువారం రాత్రి చేపల వేటకు వెళ్లి చెరువులో వల వేసి వస్తుండగా అంకాపూర్ శివారులో బైక్ అదుపు తప్పి పక్కన ఉన్న పంటపొలాల్లో పడిపోయాడు. దీంతో భారత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి నాలుగేళ్ల కూతురు ఉంది.

## నిప్పంటించుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

శక్కర్‌నగర్, డిసెంబర్ 15: బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ చౌరస్తాలో ఉన్న జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద శుక్రవారం ఓ వ్యక్తి నిప్పంటించుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. ఓ వ్యక్తి ముందుగానే ఒంటిపై కిరోసిన్ పోసుకుని, మద్యం సేవించి నిండా దుప్పటి కప్పుకుని వచ్చి అకస్మాత్తుగా తన ఒంటికి నిప్పంటించుకున్నాడు. స్థానికులు, అగ్నిమాపకశాఖ అధికారులు వెంటనే మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే దేహం కాలిపోయింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సదరు వ్యక్తిని నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అతని వద్ద లభించిన ఓటరు కార్డు ఆధారంగా రెంజల్ మండల కేంద్రానికి చెందిన గాండ్ల గంగారాం (38) గా గుర్తించారు. వెంటనే అతని భార్యకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. తమకు ఎవరితోనూ గొడవలు లేవని, నిజామాబాద్‌లోని ఓ హోటల్‌లో దినసరి కూలీగా ఆయన పనిచేస్తున్నాడని తెలిపినట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గ్యాస్ ఏజెన్సీల ఎదుట బారులు

భీమ్‌గల్, డిసెంబర్ 14: పట్టణంలోని వంట గ్యాస్ ఏజెన్సీల ఎదుట ఈ–కేవైసీ చేయించుకునేందుకు వినియోగదారులు ఉదయం నుంచి బారులు తీరారు. ఈకేవైసీ చేయించుకోకుంటే ప్రభుత్వం ప్రకటించిన రూ.500కు సిలిండర్ రాదని ప్రచారం జరగడంతో వివియోగదారులు రోజూ వచ్చి బారులు తీరుతున్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

బోధన్ రూరల్, డిసెంబర్ 15: మండలంలోని రాజీవ్‌నగర్ తండా గ్రామంలోని జగదాంబ మాత, సేవాలాల్ మహరాజ్ ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భోగ్ బండార్ నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నామ్‌దేవ్‌నాయక్, క్యాషియర్ ఆర్.రవిదాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.